పోలియో రహిత సమాజం నిర్మించాలి


కోదాడ : పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రమీల


మఠంపల్లిలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ పార్వతి, డాక్టర్లు

కోదాడ : ప్రతిఒక్కరూ పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని, అందుకు తమ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల కోరారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కార్యక్రమంలో ఆమె పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుడు దశరథనాయక్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు.

చిలుకూరు : మండలంలో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యాప్తంగా 23పోలియో కేంద్రాల్లో 3692మంది చిన్నారులకు గాను 3320మంది చిన్నారులు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి నవ్య, సుశీల తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సావిత్రమ్మ, సీహెచ్‌ఓ వినోద్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్‌ఎం, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు.ఆదివారం హుజూర్‌నగర్‌లోని ప్రాంతీయ వైద్యశాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి పుష్పలత, సీహెచ్‌ఓ పద్మ, వైద్యసిబ్బంది నూర్జహాన్, ఇందిరాల రామకృష్ణ, సంతోషం తదితరులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియో విజయవంతం..

పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పల్స్‌పోలియో ప్రత్యేక అధికారి, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పుష్ప, సిబ్బంది ఉన్నారు.

మఠంపల్లి : పోలియో రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఎంపీపీ పార్వతీకొండానాయక్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో 5ఏళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి మాట్లాడారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నాగేందర్‌నాయక్, సుధాకర్, రామలింగయ్య, వైద్యసిబ్బంది ఉన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సామాజిక బాధ్యత అని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగగిరి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కార్యక్రమంలో ఎంపీటీసీ వల్లభనేని విజయలక్ష్మితో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి పుష్పలత, సీహెచ్‌ఓ పద్మ, సూపర్ వైజర్లు ప్రభాకర్, రామకృష్ణ, శ్రీనివాస్, ఏఎన్‌ఎం మంగ, ఆశకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని గోపాలపురం వద్ద ఇటుకల బట్టీల వద్ద నివాముంటున్న కుటుంబాల పిల్లలకు మండల వైద్యాధికారిణి పుష్పలత పోలియో చుక్కలు వేసిన అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ పద్మ, పీహెచ్‌ఎన్ నూర్జహాన్, ఆరోగ్య సిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పోలియోచుక్కలు వేయించాలి

కోదాడరూరల్ : ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని ఎంపీపీ మల్లెల రాణి, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి, పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుడిబండలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, నాగరాజు, రఫీ, వైద్యసిబ్బంది తదితరులు ఉన్నారు.


కోదాడరూరల్ : గుడిబండలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ


హుజూర్‌నగర్‌రూరల్ : చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ శ్రీనివాస్


మునగాల : పీహెచ్‌సీలో పల్స్‌పోలియోను ప్రారంభిస్తున్న ఎంపీపీ ఎలక బిందు

మునగాల : మండలంలోని రేపాల, మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించినట్లు ఆయా కేంద్రాల వైద్యాధికార్లు డా.శ్రీశైలం, డా.పి.రవీందర్ తెలిపారు. తొలుత మండల కేంద్రంలోని పీహెచ్‌సీ కేంద్రంలో ఎంపీపీ ఎలక బిందు పల్స్‌పోలియోను ప్రారంభించగా, రేపాల పరిధిలోని తాడువాయి ఉపకేంద్రం పరిధిలో మండల వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య ప్రారంభించారు.

నడిగూడెం : ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పల్స్‌పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బాణాల కవిత, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, స్థానిక ఎంపీటీసీ గుండు శ్రీను, వైద్యసిబ్బంది కళావతి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలంలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల్లో 0-5 పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి విజయవంతం చేశారు. మిర్యాలగూడ రోడ్డులోని బస్టాఫ్‌లో ఏర్పాటు చేసిన కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరిత చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొణతం చినవెంకట్‌రెడ్డి, మలేరియా అధికారిని సాహితి, కమిషనర్ అశోక్‌రెడ్డి, వైద్యాధికారులు నాగిని, సీతామహాలక్ష్మి ఉన్నారు.

గరిడేపల్లి : మండల వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు. కీతవారిగూడెంలో ఎంఈఓ చత్రునాయక్ పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు షేక్ మునిసాచాంద్, బేగం, పాకాల పరమేష్, బాలూరి సందీప్ పాల్గొన్నారు.

మోతె : మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాజియా, డాక్టర్ నాగరాజు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ సీత, వైద్య ఆరోగ్య సిబ్బంది పద్మ, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.


నడిగూడెంలో పోలియోచుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ జ్యోతి


నేరేడుచర్లలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్, వైస్‌చైర్మన్


గరిడేపల్లి : కీతవారిగూడెంలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంఈఓ చత్రునాయక్


హుజూర్‌నగర్ : కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్


చిలుకూరు : చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న టీచర్లు, సిబ్బంది


మోతె : చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ నాగరాజు


హుజూర్‌నగర్ : పల్స్‌పోలియోను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి


హుజూర్‌నగర్‌రూరల్ : గోపాలపురంలో పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ పుష్పలత

సాగర్ ఆయకట్టు రైతులను ఆదుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ : సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి సీపీఎం మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని లక్కవరంలో నీరు లేక ఎండిపోయిన వరిపొలాలను పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయకపోవడంతో రైతులు వేసిన వరిపంటలు పూర్తి ఎండిపోయాయని ఆయన అన్నారు. నీటి సమస్యతో బాధపడుతున్న రైతులకు కోత దశకు చేరుకునే సమయంతో పంట ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కల్పించుకోని ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి చెరువులను నింపి ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఆయన కోరారు. ఆయన వెంట సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, రైతు సంఘం జిల్లా నాయకులు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, సైదులు, గోపి, పలువురు రైతులు తదితరులు ఉన్నారు.


హుజూర్‌నగర్‌రూరల్ : ఎండిన వరిపొలాలను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో శాంతియాత్ర


శాంతియాత్రను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు ఏర్నేని బాబు, నాగేశ్వరరావు

కోదాడరూరల్ : త్రిమూర్తిశివ 88వ జయంతి సందర్భంగా పట్టణంలోని బ్రహ్మకుమారీ ఈశ్వరయ్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఆదివారం శాంతియాత్ర నిర్వహించారు. ఈ యాత్రను కోదాడ మాజీ సర్పంచ్ ఏర్నేని వెంకటరత్నం బాబు, గుండపనేని నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. సర్వజనుల సుఖశాంతుల కోసం శాంతియాత్రను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలు శాంతస్వాభవంతోఉన్నప్పుడే సమాజం బాగుంటుందన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు మానవ విలువలు, సమాజంలో వస్తున్న మార్పులపై అవగాహన కలిగిస్తూ శాంతమార్గంలో నడిపించే విధంగా బోధనలు సాగాలన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సెంటర్ టీచర్ లక్ష్మీ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్న జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1988 నుంచి 1992 పదోతరగతి వరకు కలిసి చదువుకున్న విద్యార్థులు స్థానికంగా ఆదివారం పూర్వ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఒకరికి ఒకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులు కృష్ణారావు, ప్రసాద్ రావు, నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, సుబాష్‌చంద్రబోస్, గురువులు, భిక్షం, శ్రీనివాస్‌రావులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నర్సింహారావు, అనిల్‌కుమార్, శ్రీనయ్య, సురేష్, కనకయ్య, రవి, వెంకటేశ్వర్లు, గురుమూర్తి, సత్యనారాయణ, సైదులు, నాగరాజు, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, ఉషారాణి తదితరులున్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

కోదాడ : విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోదాడ మండల విద్యాధికారి సలీంషరీఫ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని జయ పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్‌ఫేర్ 'జయసృష్టి' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులను ఆయన పరిశీలించి వాటి పనివిధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు దాదాపు 450సైన్స్ నమూనాలను తయారు చేసినట్లు పాఠశాల హెచ్‌ఎం చిలువేరు వేణు తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమంఏర్పాటు చేసి విద్యార్థుల్లో కొత్త ఆలోచనలకు పునాది వేయనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు.


విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న ఎంఈఓ

బీసీ ఫెడరేషన్ కులాల సమితి జిల్లా అధ్యక్షుడిగా నవీన్‌కుమార్



తిరుమలగిరి : బీసీ ఫెడరేషన్ కులాల సమితి జిల్లా అధ్యక్షుడిగా తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన ఎల్సోజు నవీన్‌కుమార్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి పసుపులేటి కరుణాకర్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల కోసం, బీసీల సంక్షేమం కోసం సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి యుగేందర్, కోశాధికారి కరుణాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

బాల భవన్ విద్యార్థులకు అభినందనలు

సూర్యాపేటటౌన్ : డ్రీమ్ వర్క్స్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ రమేష్ ఈ నెల 2న గుంటూరులో ఏర్పాటు చేసిన వన్‌డే ఆర్ట్ ఫెస్ట్ పోటీల్లో జిల్లా కేంద్రంలోని బాలభవన్ విద్యార్థులు గోల్డ్‌మెడల్, సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అభిషేక్ వర్మ, సభాఖానం, అఫ్రీన్, అక్షర, మహేష్, శశాంక్, జషికలను ఆదివారం బాలభవన్‌లో అభినందించారు. ఈ సందర్భంగా కళాకారుడు బుర్రి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాల్య దశ నుంచే కళల్ని నేర్చుకొని భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. అలాగే డ్రాయింగ్ మాస్టర్ ఎల్లయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలభవన్ సూపరింటిండెంట్ రాధాకృష్ణరెడ్డి, సిబ్బంది సత్యనారాయణసింగ్, అనిల్, సాయి, వీరునాయుడు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆర్డీఓ జగదీశ్వరరెడ్డికి సన్మానం


ఆర్డీఓ జగదీశ్వరరెడ్డిని సన్మానిస్తున్న మున్సిపల్ పాలకవర్గం సభ్యులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ ఆర్డీఓగా పనిచేస్తున్న జగదీశ్వరరెడ్డి మెదక్ జిల్లా నర్సాపూర్‌కు ఇటీవల బదిలీ అయ్యారు. దీంతో ఆయనను మున్సిపల్ పాలకవర్గం సభ్యులు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

'మైహోం' ఆధ్వర్యంలో వైద్యశిబిరం


విద్యార్థులకు మందులు పంపిణీ చేస్తున్న పరిశ్రమ ప్రతినిధులు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఆదివారం స్థానిక మైహోం సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమ యూనిట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన కామినేని ఆసుపత్రి వైద్యులచే వైద్యశిబిరం నిర్వహించి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జగన్నాథరావు, ఏజీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం


అన్నదానం చేస్తున్న దాతలు

మునగాల : మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో ఆదివారం మండలంలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డా.వేమూరి సత్యనారాయణ – రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వృద్ధులకు, మానసిక దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డా.వేమూరి సత్యనారాయణ –రమాదేవి దంపతులు, బంధువులు కనుమంత వెంకటకుమారి, దామూలూరి కృష్ణకుమారి, ఆశ్రమ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల : పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డు నుంచి జాన్‌పాడ్‌రోడ్డులోని బైపాస్ వరకు విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా సోమవారం మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 6గంటలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ ఏఈ పందిరి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

వెంకటరమణకు సన్మానం


వెంకటరమణను సన్మానించి స్వీటు తినిపిస్తున్న కౌన్సిలర్, నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని 11వవార్డుకు చెందిన కస్తాల వెంకటరమణ జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగం సాధించాడు. దీంతో ఆమెను ఆదివారం స్థానిక జాషువానగర్ ఎస్సీ కమ్యూనిటీ హాల్లో శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కస్తాల శ్రవణ్‌కుమార్, పార్వతమ్మ, నాయకులు బి.రామారావు, కె.ముత్తయ్య, వీరబాబు, క్రాంతికుమార్, లక్ష్మణ్, వీరబాబు, మార్క్, వెంకన్న పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్‌చైర్మన్‌కు..

మున్సిపల్ నూతన వైస్‌చైర్మన్ కోతి సంపత్‌రెడ్డిని మాజీ కౌన్సిలర్లు ఆదివారం పట్టణంలోఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు తేజావత్ రవినాయక్, యల్లావుల రాములు, జడ శ్రీనివాస్, కంకణాల పుల్లయ్య, వల్లభదాసు కృష్ణ, నందిగామ శంభయ్య, కామిశెట్టి రవికుమార్, బెల్లంకొండ శ్రీనివాస్, చల్లా సైదులు, ఎల్లావుల రాము పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

హుజూర్‌నగర్ : పట్టణంలో కళాకారుల సంఘం సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా జి.వెంకటేశ్వర్లు, అధ్యక్షుడిగా జి.రాములు, ఉపాధ్యక్షుడిగా ఎస్.రాములు, ప్రధాన కార్యదర్శిగా ఆర్.రామారావు, కోశాధికారిగా జాన్‌సైదా, సహాయ, ప్రచార కార్యదర్శులతో పాటు ప్రత్యేక ఆహ్వానితులు, సభ్యులను ఎన్నుకున్నట్లు వారు వెల్లడించారు.

శ్రీరామయ్యశర్మకు 'అర్చక ఆధ్యాత్మిక సేవారత్న' బిరుదు


శ్రీరామయ్యశర్మను సన్మానిస్తున్న సభ్యులు

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెంలో గల శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ అర్చకుడు రాయప్రోలు శ్రీరామయ్య శర్మకు 2024 ఉగాది పురస్కారాలను పుర్కరించుకొని 'అర్చక ఆధ్యాత్మిక సేవారత్న' బిరుదు లభించింది. ఆదివారం హైదరాబాద్‌లోని హరిహర కళాక్షేత్రంలో సీవీరామన్ అకాడమీ సేవా సాంస్కృతిక సంస్థ రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం తరుపున ఆయనకు స్వర్ణకంకణం, గోల్డ్‌మెడల్ అందజేసి సన్మానించారు.

మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

మునగాల : మోతె మండల కేంద్రం శివారులో గతనెల 28న జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని విజయరాఘవపురం గ్రామానికి చెందిన నలుగురు కూలీలు మృతి చెందారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ సుంకరి పిచ్చయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎక్స్‌గ్రేషియా అందే విధంగా కృషిచేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు.

సీసీరోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి నిధులు మంజూరు

నడిగూడెం : మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణం కోసం, పలు గ్రామాల్లో డ్రెయినేజీల నిర్మాణం కోసం ఉపాధిహామీ నిధులు రూ.2.30కోట్లు మంజూరైనట్లు పంచాయితీరాజ్‌శాఖ ఏఈ పి.రంగారావు ఆదివారం తెలిపారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా రూ.కోటి నిధులతో సీసీ రోడ్లు పూర్తి చేసినట్లు, మిగతా నిధులతో పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఈనెల 25లోపు మిగతా రూ.1.30కోట్ల పనులు పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు.

వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన


వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు


మోతె : మండల పరిధిలోని రంగాపురంతండాలో ఆదివారం ప్రజల సౌకర్యార్థం ఉపాధిహామీ నిధులతో ఏర్పాటు చేయనున్న వాటర్‌ప్లాంట్ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, గ్రామ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రత్నమాల మృతి బాధాకరం


సంతాపసభలో మాట్లాడుతున్న నాయకులు

మునగాల : మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ రామయ్య కోడలు లకుమారపు రత్నమాల మృతి బాధాకరమని, ఆమె కుటుంబానికి సీపీఎం అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకటరెడ్డి అన్నారు. ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన రత్నమాల(55) సంతాప సభను ఆదివారం మండల కేంద్రంలో పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు బుర్రి శ్రీరాములు, మండల కమిటీ సభ్యులు దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, ఆరె.రామకృష్ణారెడ్డి, బోనాల మంగయ్య, బోళ్ల కృష్ణారెడ్డి, సుంకరి పిచ్చయ్య, పార్టీ గ్రామ కార్యదర్శి గడ్డం వినోద్, రత్నమాల భర్త ఎల్‌వీ.ప్రసాద్, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సభకు తరలిన నాయకులు


సభకు తరలివెళ్తున్న నాయకులు

నేరేడుచర్ల : ఖమ్మం పట్టణంలో జరిగే ఆలిండియా యూనిటీ మహాసభకు ఆదివారం మండలం నుంచి సీపీఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. వెళ్లిన వారిలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వాసా పల్లయ్య, నాయకులు సయ్యద్ హుస్సేన్, కరుణాకర్, మరియమ్మ, మల్లేశ్వరీ, పావని, లక్ష్మి, పద్మమ్మ, కోటమ్మ, నర్సమ్మ, బుచ్చమ్మ, రేణుక, దుర్గమ్మ, నర్సిరహ, నాగమణి, మంగమ్మ తదితరులున్నారు.